
తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఆయన్ని బాగా మిస్ అవుతున్నా!

మిగతాది 8లో

ఇదండీ..కబురు..




టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను ఎలాగైనా కాపాడు పరమేశ్వరా!

సంపుటి : 23 సంచిక : 73 | బుధవారం ఫిబ్రవరి 26 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ



### లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి

### బయో ఏషియా సదస్సుతలో సిఎం రేవంత్ రెడ్డి

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ర్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి.

## మత రాజకీయాలు తప్ప బిజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క



**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు.

2లో..



## ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2లో..

## 35 సార్లు ఢిల్లీ వెళ్లినా మంత్రివర్గ విస్తరణ చేయలేకపోయారు

- గడచిన 48 గంటల్లో 7 రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ అన్నారు, వ్యవసాయ అత్యవసర పరిస్థితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.
- సొరంగంలో చిక్కుకున్న 8 కార్మికుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, ఇదే సమయంలో రాష్ట్రంలో ఇలా ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు.
- రేవంత్ రెడ్డి 35 సార్లు ఢిల్లీ వెళ్లిన తరువాత కూడా మంత్రివర్గ విస్తరణ జరిపించలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

మిగతాద్ది 2 లో




**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష పార్టీలో.. హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకొన్నారు.




2లో..

## చిన్నారులను హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు. నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.




## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి

### బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
చికెన్ గున్యా వ్యాధి నివారణ కోసం బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. పేద, మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాలకు.. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు.

మిగతాది 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతే రాజీనామా చేస్తారా

- ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా
- సిఎం రేవంత్‌రు ఎంపి రఘునందన్ రావు సవాల్



**కబురు న్యూస్,సిద్దిపేట,ఫిబ్రవరి25:**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు.

2 లో

## 'సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదనే..'



**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రమాద స్థలిని సందర్శించడంపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ఇప్పటివరకూ తాము అక్కడకు వెళ్లకపోవడానికి సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో మాత్రమేనన్నారు. ఎల్లుండి(గురువారం) ఉదయం ఎస్ఎల్బీసీ టన్నెల్ ను సందర్శిస్తామని ఆయన స్పష్టం

మిగతాద్ది 2 లో



## 'అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హెూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే లేదే'

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి25:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదన్నారు.

మిగతాద్ది 2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి

## బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

బవేరియన్ కంపెనీతో కుదిరిన వ్యూహాత్మక ఒప్పందంపై .. హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ కంపెనీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. ఒప్పందంలో భాగంగా తొలుత టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగనున్నది. ఆ తర్వాత వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుంది. దిగువ, మధ్య ఆదాయ దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయాలన్న టార్గెట్‌తో రెండు ఫార్మాల కంపెనీలు డీల్ చేసుకున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తర్వాత.. రెగ్యులేటరీ ఆమోదం కోసం కంపెనీ ప్రయత్నించనున్నది. ఆ తర్వాత కమర్షియల్‌గా చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఉత్పత్తి కేంద్రంలోనే వ్యాక్సిన్ తయారీ జరగనున్నది. బయోలాజికల్-ఈ సంస్థ దీని ద్వారా కొత్తగా 300 కొత్త ఉద్యోగాలను కల్పించనున్నది. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ప్రపంచ దేశాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టును చేపట్టినట్లు బీఈ వెల్లడించింది. అమెరికాలో చికున్ గునియా వ్యాక్సిన్‌కు ఆమోదం దక్కింది. 12 ఏళ్ల వయసు పిల్లలు కూడా అక్కడ ఆ వ్యాక్సిన్ ఇస్తున్నారు. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా ధాట్ల తెలిపారు. దిగువ, మధ్య ఆదాయ దేశాల ప్రజలకు చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ ఉత్పత్తి విధానం, సక్సెస్‌ఫుల్ ట్రాక్ రికార్డు వల్ల.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదర్చినట్లు ఆమె తెలిపారు. తమ కంపెనీ వద్ద ఉన్న అడ్వాన్స్‌డ్, నిష్ణాత తయారీ టెక్నాలజీతో.. పేద దేశాల ప్రజలకు వ్యాక్సిన్‌ను అందించనున్నట్లు ఆమె వెల్లడించారు. తమ ప్రయత్నం ద్వారా ప్రపంచవ్యాప్తంగా చికెన్ గున్యా వ్యాధి నియంత్రణలోకి వస్తుందని, తద్వారా ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలపడుతుందని ఆశిస్తున్నట్లు మహిమ పేర్కొన్నారు. చికెన్ గున్యా వ్యాక్సిన్‌కు గ్లోబల్ యాక్సెస్ దక్కేందుకు.. బీఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బవేరియన్ నార్డిక్ కంపెనీ సీఈవో పౌల్ చాప్లిన్ తెలిపారు. చిక్ వీఎల్‌పీ పేరుతో వ్యాక్సిన్ రూపొందిస్తున్నారు. దీన్నే వీఎల్పీ రికాంబినాంట్ ప్రోటీన్ వ్యాక్సిన్‌గా పిలుస్తారు. చికెన్ గున్యా వైరస్‌ను ఆ ప్రోటీన్ వ్యాక్సిన్ అదుపులోకి తీసుకువస్తుంది. 12 ఏళ్లు దాటిన వారికి ఈ వ్యాక్సిన్ ఇస్తారు.

## సంపాదకీయం

# జెలెన్‌స్కీ విషాదయోగం!

'కర్ర గలవాడిదే బర్రె' నానుడి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి చాలా ఆలస్యంగా అర్థమైనట్టుంది. మూడేళ్లుగా అరువు తెచ్చుకున్న బలంతో రష్యా సేనలను ఢీకొడుతూ రేపో మాపో విజయం తన దేనన్న భ్రమల్లో బతికిన ఆయన, శాంతి కోసం పదవీత్యాగానికైనా సిద్ధమని తాజాగా ప్రకటించారు. అంతేకాదు... ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం కావాలట! జో బైడెన్ హయాంలో ఆయనకు అటు డాలర్లూ, ఇటు మారణాయుధాలూ పుష్కలంగా వచ్చిపడ్డాయి. ఆ కాలంలో ఆయనకు ఎవరన్నా లెక్కలేకుండా పోయింది. నిరుడు ఆగస్టులో ప్రధాని నరేంద్ర మోదీ శాంతి సాధనలో భాగంగా తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిశారు. ఆ తర్వాత ఉక్రెయిన్ వెళ్లి జెలెన్‌స్కీతో చర్చించారు. మోదీ వచ్చి వెళ్లిన వెంటనే ఆయన్ను హేళన చేస్తూ మాట్లాడారు. నియంతతో చేతులు కలిపి నీతులు బోధిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. దౌత్య మర్యాదల్ని అతిక్రమించారు. ఏడాది తిరగకుండా అంతా తలకిందులైంది. అణకువ ఒంటబట్టినట్టుంది. దురుసుగా, కఠినంగా, అవమానకరంగా మాట్లాడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవటానికి నానా పాట్లూ పడుతున్నారు. అందులో భాగంగానే తాజా ప్రతిపాదనలు చేశారు. వీటిని ట్రంప్ అంగీకరిస్తారని జెలెన్‌స్కీ ఎలా అనుకున్నారో అర్థంకాదు. 'ఎన్నికల్లేకుండా అధికారం చలాయిస్తున్న నియంత'గా తనను నిందించిన ట్రంప్ పదవీ పరిత్యాగ ప్రకటనల్ని ఖాతరు చేస్తారనుకోవటం, మెచ్చుకోలు మాటలు మాట్లాడుతారనుకోవటం తెలివితక్కువతనం. నాటోకు తిలోదాకాలిచ్చేందుకు సిద్ధపడుతున్న ట్రంప్‌ను ఆ సంస్థ సభ్యత్వం ఇప్పించమనటం మూర?త్వం. ఈ మూడేళ్ల యుద్ధంలో రష్యాను ఉక్రెయిన్ ముప్పుతిప్పలు పెట్టిన మాట వాస్తవం. అమెరికా, పాశ్చాత్య దేశాలు అందించిన క్షిపణులతో, డ్రోన్‌లతో రష్యా నగరాలపై దాడులు చేసి నష్టపరిచిన ఉదంతాలూ కోకొల్లలు. పర్యవసానంగా నేడో రేపో విజయం ఖాయమని భావించి దురాక్రమణకు దిగిన పుతిన్ అయోమయంలో పడిన సంగతి కూడా నిజం. ఒకపక్క అమెరికా, పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలూ, మరోపక్క నేల రాలుతున్న సైనికుల ఉదంతాలూ, ధ్వంసమవుతున్న కీలక సైనిక స్థావరాలూ ఆయనకు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఉత్తర కొరియా నుంచి సైన్యాన్ని తీసుకొచ్చి రణరంగంలో ముందుకు నడిపించినా పెద్దగా ఫలితం దక్కలేదు. ఇక దీన్నుంచి గౌరవప్రదంగా బయటికి రావాలనుకున్నా అన్ని దారులూ మూసుకు పోయాయి. చివరకు అణ్వాయుధాలనే నమ్ముకోక తప్పదన్న నిర్ణయానికి కూడా వచ్చారని కథనాలు వెలువడ్డాయి. నిజానికి ఆ ఒక్క భయమే అమెరికా, పాశ్చాత్య దేశాలను ముందుకు అడుగేయ నీయలేదు. మాటలకేం... కోటలు దాటేలా చెప్పారు. ఆచరణలో మాత్రం ఎంతసేపూ ఉక్రెయిన్‌ను ముందుకు తోసి లబ్ధి పొందుదామన్న ధ్యాస తప్ప అమెరికాకు మరేం పట్టలేదు. ఉక్రెయిన్ తీవ్ర నష్టాలు చవిచూసింది. గణనీయంగా భూభాగాన్ని కోల్పోయింది. తిరిగి స్వాధీనం చేసుకున్నవి సైతం అనంతర కాలంలో రష్యా సేనలకు చిక్కాయి. పట్టణాలు, నగరాలు శిథిలమయ్యాయి. ఒక దశలో సైన్యం చాలటం లేదని యువతీ యువకులకు సైనిక శిక్షణనిచ్చి ఉరికించారు. అయితే అదే మంత ఫలితం ఇవ్వలేదు. మొత్తంగా 3,80,000 మంది ఉక్రెయిన్ పౌరులు, సైనికులు గాయాల పాలయ్యారు. కాళ్లూ చేతులూ పోగొట్టుకున్న సైనికులు లక్షల్లోనే ఉంటారు. 46,000 మంది సైనికులు మరణించగా, వేలాదిమంది ఆచూకీ లేకుండా పోయారు. అనేకులు బందీలుగా చిక్కారు. ట్రంప్ దృష్టంతా ఉక్రెయిన్ నేలలో నిక్షిప్తమైవున్న అపురూప ఖనిజాలు, ఇతర సహజ వన రులపై ఉంది. మూడేళ్లుగా తాము 50,000 కోట్ల డాలర్లు ఖర్చుచేశామని అమెరికా లెక్కలు చెబు తోంది. కానీ అది 12,000 కోట్ల డాలర్లు మించదని ఉక్రెయిన్ మొత్తుకుంటున్నది. పది తరాల ఉక్రె యిన్ పౌరుల్ని పీల్చిపిప్పిచేసే అమెరికా ఒప్పందం ససేమిరా సమ్మతం కాదన్న జెలెన్‌స్కీ మొర వినే నాథుడే లేడు. ఇన్నాళ్లూ అమెరికా సలహాతో ఉక్రెయిన్‌కు అన్నివిధాలా అండదండలందించిన పాశ్చాత్య దేశాలు సైతం ట్రంప్‌ను ధిక్కరించదల్చుకుంటే తమతో మాట్లాడొద్దని చెప్పటం ఆయనకు మింగుడుపడటం లేదు. ఒకపక్క అమెరికా రూపొందిస్తున్న ముసాయిదా ఒప్పందం ప్రతిపాదనల్ని పదిరోజులుగా ఉక్రెయిన్ వరసబెట్టి తిరస్కరిస్తుండగానే దాదాపు అంతా పూర్తయిందని, తుది దశ చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ అనటం జెలెన్‌స్కీని ఊపిరాడనివ్వటం లేదు. అమెరికా ప్రతిపాదన ఒప్పుకుంటే చమురు, సహజవాయువు, ఖనిజాలతోపాటు పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల ద్వారా వచ్చే ఆదాయంలో సగం సమర్పించుకోవాలి. తామిచ్చిన ప్రతి ఒక్క డాలర్‌కూ రెండు డాలర్లు చెల్లించాలన్నది అమెరికా డిమాండ్. ఇంత చేసినా ఉక్రెయిన్ రక్షణకు గ్యారెంటీ ఇవ్వటానికి తిరస్కరించటం, ముసాయిదా ఒప్పందంలో తొలుత ఉన్న ఆ మాటను తొలగించటం జెలెన్‌స్కీకి మింగుడుపడని అంశాలు. ఎవరో ప్రోత్సహిస్తే అక్రమంగా సింహాసనం అధిష్ఠించటం, ఎవరికోసమో పొరుగు దేశంపై తొడగొట్టడం ఎంత ఆత్మహత్యా సదృశమో వర్తమాన ఉక్రెయిన్‌ను చూసి అన్ని దేశాలూ గుణపాఠం నేర్చుకోవాలి. స్వీయప్రయోజనాలే సర్వస్వం అయిన యుగంలో బతుకుతూ అపరిపక్వతతో, అనాలోచితంగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అవి చివరకు తననే కాటేస్తాయని జెలెన్‌స్కీ గ్రహించలేక పోయారు. ఒకనాడు అమెరికన్ కాంగ్రెస్‌లో యుద్ధ యోధుడిగా నీరాజనాలందుకున్న మనిషే ఇవాళ దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మూడేళ్లలో ఎంత మార్పు!

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతే రాజీనామా చేస్తారా

మొదటిపేజీ తరువాయి

కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# 35 సార్లు ఢిల్లీ వెళ్లినా

## మంత్రివర్గ విస్తరణ చేయలేకపోయారు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గడచిన 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్నారని, రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, గాల్లో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 35 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి.. తాజాగా 36వ సారి వెళ్లి చేసేదేమిటని ప్రశ్నించారు. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని ఆక్షేపించారు. భారాసకు ఓటు ఎందుకు వేయలేదా అని ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారన్న కేటీఆర్... రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే కేసీఆర్ విలువ తెలుస్తోందని అన్నారు.

# ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# చిన్నారులను హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

దీంతో ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నారులు రక్షించి, 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితులు కోలాక కృష్ణవేణి, దీప్తి, గౌతం సావిత్రి దేవి, శ్రవణ్‌కుమార్, ఆమ్ గోత్ శారదా, సంపత్‌కుమార్‌గా గుర్తించారు. పిల్లల్ని కొనుగోలు చేసిన నాగ వెంకట పవన్ భగవాన్, రమా శ్రావణి, వినయ్ కుమార్, స్వాతి, రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 11 ఫోన్లు, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరు రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్నారులను విక్రయించినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.

# 'సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదనే..'

మొదటిపేజీ తరువాయి

తాము అక్కడకు వెళ్లే క్రమంలో పోలీసులు ఎటువంటి ఆటంకం కల్గించకూడదని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలన్నారు. టన్నెల్ లో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 18, 19 మీటర్ల ఎత్తులో బురద పేరుకుపోయిందని, దేశంలో చాలా టన్నెల్ ప్రమాదాలు జరిగాయని, కాకపోతే అత్యంత క్లిష్టమైన టన్నెల్ ప్రమాదం ఇదేనన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# 'అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే లేదే'

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి రాగానే ఆయన వైఖరి మారిందన్నారు కిషన్ రెడ్డి. అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.

'బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సినిమా నటులు, జడ్జీలు, మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. సీబీఐ దర్యాప్తు చేస్తే మేం నిగ్గు తేలుస్తాం. మూసీ ప్రక్షాళనకు మేం ఎక్కడ అడ్డుకుంటున్నాం. మూసీ ప్రక్షాళన కు మేం వ్యతిరేకం కాదురేవంత్ మెట్రో నిర్మాణం చేస్తే మేం ఎందుకు అడ్డుకుంటాం. లేనిపోని ఆరోపణలు చేసి దిగజారి రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వూయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోదీని తిడుతున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ను తెలంగాణకు అదనంగా తెచ్చింది మేమే. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలి' అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

మొదటిపేజీ తరువాయి

పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన యువ నాయకులు శశికాంత్



**కబురు న్యూస్ బీర్కూర్ ఫిబ్రవరి 25**
బీర్కూరు మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శశికాంత్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంతో పాటు, అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని, పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పృథ్వి, అశోక్, మేఘనాథ్, మదన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో ప్రచారం నిర్వహించిన ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గార్గె



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 25**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గార్గే మార్నింగ్ వాక్ లో పట్టబద్రులు, ఉపాధ్యాయులను కలిసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఉపాధ్యాయులు ఆలోచించి బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించినట్లయితే, వారి సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాకయ్య, చీకట్ల రాజు, ముత్యాల సాయిబాబా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.. జిల్లా అధ్యక్షులు



**కబురు న్యూస్ బాన్సువాడ, ఫిబ్రవరి 25**
బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో మంగళవారం బిజెపి ఎమ్మెల్సీకి అభ్యర్థులకు మద్దతుగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు స్థానిక నాయకులతో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో పట్టబద్రులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వాన్ని నిలదీసి పట్టబద్రుల సమస్యలను పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. పట్టభద్రులు ఉపాధ్యాయులు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టబద్రుల బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠేశ్వర్ కల్లుబట్టిపై టాస్క్ ఫోర్స్ దాడి

**కబురు న్యూస్,నిజామాబాద్ కంఠేశ్వర్,ఫిబ్రవరి 25 :**
నగరంలోని కంఠేశ్వర్ కల్లుబట్టిపై ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి కల్లును విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించారు.నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు



టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య ఆధ్వర్యంలో సీసీఎస్,టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడిలో వెయ్యి లీటర్ల కల్లును స్వాధీనం చేసుకుని,కల్లుబట్టి నిర్వాహకుడు బండారి రవి గౌడ్ ను అదుపులోకి తీసుకున్నారు.నిర్వాహకుడిని మూడవ టౌన్ పోలీసులకు అప్పగించారు.

# ఘనంగా విజయసాయి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు...













**కబురు న్యూస్, బోధన్ ఫిబ్రవరి 25..**
బోధన్ పట్టణంలోని గంజ్ లో గల విజయ సాయి ప్రాథమిక పాఠశాల 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి, బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, స్టేషన్ హౌస్ ఆఫీసర్ బోధన్ అర్బన్ వెంకటరమణ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ సెల్ ఫోన్లకు తమ పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు గురువులతో, తల్లిదండ్రులతో సఖ్యతగా ఉండాలని చిన్న వయసులో చాక్లెట్లు, ఐస్ క్రీములు ఇవి తినటం వల్ల ఆరోగ్యం పాడవుతుందని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకుంటూ తల్లిదండ్రులతో మనసు విప్పి మాట్లాడాలని బోధించారు. అనంతరం మ్యాజిస్ట్రేట్ శేష తల్ప సాయి మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ్యత తమ పిల్లలపై ఎక్కువగా ఉంటుందని స్కూల్లో నేర్చుకున్న పాఠాలను ఇంటికి వెళ్లిన తర్వాత కనీసం ఒక గంట ఆడుకుని హెూంవర్క్ చేయించాలని సూచించారు. పిల్లలు ఇంట్లో ఉన్నంతసేపు తల్లి తండ్రులు వారితోనే గడపాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సాగిరాజు కల్పన పాఠశాల వార్షిక నివేదికను అందించారు. అనంతరం హైస్కూల్ విభాగపు ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ 50 మంది విద్యార్థులు ఉండే పాఠశాల నేడు 500 మంది విద్యార్థుల వరకు చేరిందని దీనికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధ్యాయుల సమస్యలకు భరోసా లేదు

**– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 25 :**
గత ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలనలో కూడా తెలంగాణ ప్రజలకు అదే అన్యాయం జరుగుతుందని ముఖ్యంగా నిరుద్యోగులకు,ఉపాధ్యాయులకు వారి సమస్యలకు భరోసా లేకుండా పోయిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఉమ్మడి నిజామాబాద్,కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా



మంగళవారం కంఠేశ్వర్ లోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ,నిరుద్యోగులను నిండా ముంచిన కెసిఆర్ కి ఏ గతి పట్టిందో రేవంత్ కు అదే గతి పడుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి 4వేలు,విద్య భరోసా గ్యారంటీ,ఆడబిడ్డలకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు,విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ 6 వేల కోట్ల పైగా ఉన్న బకాయిలు విడుదల చేసే వరకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టాదని హెచ్చరించారు.నిరుద్యోగులు,ఉపాధ్యాయులు,మేధావుల ు అలోచించి ఓటేయ్యాలన్నారు.మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి మోసపోయి గోస పడొద్దని విజ్ఞప్తి చేసారు.నిరుద్యోగులకు,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మెడలు వంచి అమలు చేయించాలంటే మండలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్యకి,అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు ఆనంద్ రావు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్న బిజెపి

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 25 :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి పట్టబద్రులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయండని ధైర్యంగా చెప్పిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీజేపీ నాయకులు వక్రీకరించి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని, దుష్ప్రచారం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు



ఖంగుతిన్న ఎమ్మెల్యేలు ధన్ పాల్,రాకేష్ రెడ్డి ఏం మాట్లాడాలో అర్థంకాని స్థితిలో ఉన్నారన్నారు.బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ,రైతులకు రుణమాఫీ,రైతు బోనస్,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గృహ జ్యోతి వంటి పథకలు అమలు చేశామని,యువకులకు స్కిల్ యూనివర్సిటీ తీసుకు వచ్చామని వివరిస్తూనే ఇవన్నీ చేస్తేనే కానీ ఒక్కసారి వాళ్లు ఆలోచించాలని రేవంత్ రెడ్డి ధైర్యంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గుర్తు చేశారు.కానీ బిజెపి నాయకుల లాగా పది సంవత్సరాలుగా ప్రజలకు ఒక పథకాన్ని కూడా అందించకుండా కేవలం మోడీ ముఖాన్ని చూసి ఓట్లు వేయమని అడగడం బిజెపి సిగ్గు మాలినతనానికి నిదర్శనమని ఆయన అన్నారు.ప్రభుత్వానికి పట్టభద్రులకు సమన్వయం చేసే విధంగా ఉండాలి అంటే నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలవాలని నరేందర్ రెడ్డి ఒకవేళ గెలవలేక పోతే అది ప్రభుత్వానికి పట్టభద్రులకు సమన్వయం లోపించే విధంగా ఉంటుందని రేవంత్ రెడ్డి మాట్లాడితే దానిని అర్థం చేసుకొని బిజెపి నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్,రామ్మూర్తి గోపి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్ బిన్ హందాన్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,బింగి మధుసూదన్,సాయికిరణ్,శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 25 :**
నిబంధనలు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలకు చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నగరంలోని గూపన్పల్లి శ్రీ చైతన్య పాఠశాల ఎదుట నిరసన,అడ్మిషన్ కరపత్రాల దహనం చేశారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, కర్క గణేష్ లు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైందని విమర్శించారు.ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లపేరుతో కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారన్నారు.ఉపాధ్యాయ అర్హతలు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారన్నారు.విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు




తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ,నాసిరకమైన విద్యని అందిస్తూ లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారన్నారు.మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు చట్ట విరుద్ధంగా కరపత్రాలు,బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలన్నారు.ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ కుమార్,జిల్లా కోశాధికారి నిఖిల్,జిల్లా నాయకులు వినోద్,నగేష్,నసీర్,సంతోష్,సునీల్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యారి న్యాయ సమ్మేళనంలో అపర్ణకు సన్మానం







**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఫిబ్రవరి 25 :** సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు నారీ న్యాయ సమ్మేళన్ కార్యక్రమము నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆలిండియా కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ అల్కాలంబ రావడం హాజరయ్యారు.ఆల్ ఇండియా లోను కూడా మెంబర్షిప్ ఆధారంగానే కాంగ్రెస్ పార్టీలో మహిళలకు బూత్ కమిటీ నుంచి కూడా రాష్ట్రస్థాయి పదవులు కూడా పదవులు మెంబర్షిప్ ద్వారానే ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఆల్ ఇండియాలోనే తెలంగాణ రాష్ట్రము మహిళా మెంబర్షిప్లలో ఒక లక్ష 1,300కు పైగా ఇప్పటివరకు చేశారని దేశంలోనే ప్రథమ స్థానం మన తెలంగాణ కాంగ్రెస్ మహిళా విభాగం ఉందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావుకు అభినందించి శాలువాతో సత్కరించారు.అదేవిధంగా ప్రతి జిల్లాలో నుంచి కూడా చాలా పెద్ద ఎత్తున మెంబర్షిప్ చేసిన జిల్లా ప్రెసిడెంట్లు,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు,జనరల్ సెక్రెటరీగా సెక్రెటరీగా ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాయక్ వాడి అపర్ణ పాటిల్ కు ఆలిండియా మహిళా ప్రెసిడెంట్ అల్కాలంబ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆల్ ఇండియా మహిళా ప్రెసిడెంట్ అల్కాలాంబ మాట్లాడుతూ,మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న నాయకత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకపోతూ,పార్టీకి పటిష్టంగా పనిచేయాలని వచ్చే లోకల్ బాడీ అన్ని ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రావడానికి కష్టపడినట్టుగానే దేశంలో కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చే దిశగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా నాయక్ వాడి అపర్ణ పాటిల్ మాట్లాడుతూ,ఆల్ ఇండియా ప్రెసిడెంట్ అల్కాలంబ,రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ సునీత రావులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,పిసిసి అధ్యక్షులు మహేష్ అన్న నాయకత్వంలో నిజామాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీలో జిల్లా పెద్దల అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడతానని తెలియజేయడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి...



**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 25..** భారతీయ జనతా పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను, ఉపాధ్యాయులను కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడింది బిజెపి పార్టీ అని, ఈ రోజు నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్ని వర్గాల వారు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారి పక్షాన మాట్లాడడం కోసం శాసనమండలిలో ప్రజల పక్షాన మాట్లాడే నాయకుడు లేకుండా పోయారని వాపోయారు. ప్రశ్నించే నాయకుడి కోసం పోరాడుతున్న పార్టీని గెలిపించాలని కోరారు. 317 జీవో, నిరుద్యోగుల సమస్యల మీద అనేక పోరాటాలు చేసింది బిజెపి అని, జైలుకు వెళ్ళింది బిజెపి, బిజెవైఎం కార్యకర్తలని గుర్తు చేశారు. పట్టభద్రులు తమ ఆలోచన శక్తితో మార్పు దిశగా ప్రయత్నం చేస్తూ బిజెపి అభ్యర్థిని గెలిపించాలని మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ గొడుగు ధర్మపురి , పట్టణ కన్వీనర్ పసులోటి గోపి, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, పప్పుల వేణు, కస్ప లింగం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

- రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఫిబ్రవరి 25 :** రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు.ఎలాంటి ఇబ్బందులు,లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు,మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు,పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ,నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని,వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు.బోర్లు,పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. మసీదులు,ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.కాగా,వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్ కు సూచించారు.ఆయా జలాశయాలు,చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు,ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు,అన్ని ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్ స్కూల్స్,వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్ వికాస్ మహతో,అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి,కార్మికశాఖ అధికారి యోహాన్,ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్,వెంకటేశ్వర్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి పట్టం కట్టాలి... అధ్యక్షుడు విట్టల్



**కబురు న్యూస్ చందుర్ ఫిబ్రవరి 25** చందూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా మండల అధ్యక్షుడు విట్టల్ స్థానిక నాయకులతో పట్టభద్రులను కలిసి బిజెపి అభ్యర్థి చిన్నమెయిల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విట్టల్, నర్సింలు, బోరిగం రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 25..** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు. బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా, మందర్నా గ్రామాల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను, బోధన్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామం దగ్గర అక్రమంగా ఇసుక తరలిస్తున్న మరొక ట్రాక్టర్ ను పట్టుకుని రూరల్ ఠాణా కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.


# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...




**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఫిబ్రవరి 25 :** ఈ నెల 27న జరిగే శాసన మండలి ఎన్నికల పోలింగ్ కోసం నిజామాబాద్ జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 31,571 మంది ఓటర్లు ఉండగా,ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 3751 మంది ఉన్నారని వివరించారు.ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 48 పోలింగ్ కేంద్రాలను,ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 81 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.33 మండల కేంద్రాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ,పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు.81 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని,వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు.పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు.పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు.ఈ మేరకు నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయాలు, బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసు ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిమితి లేనప్పటికీ, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.కాగా,ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మంగళవారం కలెక్టరేట్ లో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జరిపించామని వివరించారు.

# పట్టభద్రులని కలిసి మద్దతు కోరిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 25 :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తరుపున మంగళవారం నిజామాబాద్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అన్నారు. ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులని కలుస్తున్నామని వారి నుండి మంచి స్పందన ఉందని ప్రజాప్రభుత్వానికి వారి మద్దతుతో మళ్ళీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మేజరర్టీ తో గెలిపించాలని విపుల్ గౌడ్ పట్టభద్రులని కోరారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రురల్ అధ్యక్షులు తుంపల్లి మహీందర్, ఎడ్ల లక్ష్మణ్,బొమ్మేన రమేష్, మంత రమేష్ మోహన్,రాజు పాల్గొన్నారు .

# సిఎం రేవంత్ మాటలతో బీసీ ఎమ్మెల్సీల అభ్యర్థుల విజయం ఖాయమైంది

- బీసీ అభ్యర్థులు ప్రసన్న హరికృష్ణ,మల్కా కొమురయ్యల గెలుపు రాష్ట్ర రాజకీయాలకు మలుపు...
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో బీసీ సీఎం ఖాయం...
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి...



**కబురు న్యూస్,నిజామాబాద్ ఫిబ్రవరి 25 :** రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీ అభ్యర్థులే గెలవబోతున్నారని బీసీ అభ్యర్థుల విజయం వంద శాతం ఖాయమైందని,ఇందుకు నిజామాబాద్ లో జరిగిన పట్టభద్రుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఓటములతో తమకు ఎలాంటి నష్టం లేదని వారి ఓటమి వల్ల ప్రభుత్వానికి వచ్చే డొకాయే ఏమీ లేదని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓటమిని చెప్పగానే చెప్పారని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ,నిజమాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక డిఆర్అర్ పంక్షన్ హాల్ బీసీ సంక్షేమ సంఘం,బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ,ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే, మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని,అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చినట్లు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులైన మల్క కొమరయ్య అలాగే ప్రసన్న హరికృష్ణ లను బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి,రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని ఆయన అన్నారు.కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్,మెదక్ నియోజకవర్గం లో 90 శాతం బడుగు,బలహీన వర్గాల వాళ్లు తమ ఓటు తాము వేసుకుంటే ఐదు శాతం కూడా లేని అభ్యర్థులు ఓడిపోవడం ఖాయమన్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని 17 మంది పార్లమెంట్ సభ్యులలో పదిమంది ఎంపీలు ఉన్నారని,మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన కోరారు.నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న మల్కా కొమరయ్య,పట్టభద్రుడా నుండి బరిలో ఉన్న ప్రసన్న హరికృష్ణల గెలుపు ఇప్పటికే కాయమైందని ఇక మెజార్టీ నే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని,ఐక్యతను చూపెట్టి బీసీల తడాఖాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్,బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ,కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్,అసోసియేటడ్ మోహన్,జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష,కార్యదర్శులు



**కబురు న్యూస్,నిజామాబాద్ ఫిబ్రవరి 25 :** నిజామాబాద్ నగరానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రావులపల్లి జగదీశ్వర్ రావు,కార్యదర్శి కమల్ ఇనానిలు కలిసి పుష్పగుచ్చాన్నిఅందజేశారు.నిజామాబాద్ వ్యాపారుల సమస్యలపై ఒక మెమోరాండం సమర్పించారు.ఇక్కడ ఒక ఇండస్ట్రియల్ కారిడోర్ ఏర్పాటు చేయాలని,నూతన పరిశ్రమలను స్థాపించాలని,డ్రైపోర్ట్ సాంక్షన్ చేయాలని,వ్యాపారాస్తులను ట్రేడ్ లైసెన్స్ ఫీ పేరున వేధింపులు మానలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25 :**









ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు.ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా,ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా,ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.పూర్తి పారదర్శకంగా,గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.కాగా,కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.

## నర్సాపూర్ రాయరావ చెరువులో ఇద్దరు యువకులు మృతి

**కబురు న్యూస్ దినపత్రిక మెదక్ నర్సాపూర్.** మెదక్ జిల్లా నర్సాపూర్‌లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతులు నర్సాపూర్‌కు చెందిన దుర్గప్పగారి సునీల్ గౌడ్, ప్రవీణ్ గా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వారు సరదాగా చెరువు దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి పడ్డారని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సునీల్ గౌడ్, ప్రవీణ్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో నర్సాపూర్‌లో విషాదం అలముకుంది.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.

**కబురు న్యూస్ రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 25.** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ మనుమడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జబ్బార్ ఖాన్ కూతురు మెహవీన్- తఫజుల్ నవాజ్ కుమారుడు సాజన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై కేక్ కట్ చేసి షాజన్ కు తినిపించి చిన్నారిని దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎంఏ జమీల్, సుహేల్, అజ్మల్, అఖిల్, షకీల్, వకీల్, అబ్దుల్ అజీజ్, సర్వర్ ఖాన్, షాబాజ్ ఖాన్, అనీష్, మాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే కన్నుల పండుగ గా జరగనున్న శివరాత్రి మహోత్సవాలు..


**కబురు న్యూస్ వీణవంక, ఫిబ్రవరి 25.** వీణవంక మండల కేంద్రంలోని శివరాత్రి మహోత్సవాలు నేడు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. వీణవంక, చల్లూరు, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, నర్సింగాపూర్ గ్రామాలలో శివరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. వీణవంక మండల కేంద్రంలో శివరాత్రి మహోత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తూ, ఆధ్యాత్మిక శోభ విరజిల్లేలా, ఉదయం మొదలుకొని గోపూజ, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం, సామూహిక రుద్రాభిషేకాలు, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, లింగోద్భవ కార్యక్రమాన్ని అర్ధరాత్రి వరకు, వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని, భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా, సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు ప్రత్యేక పూజలలో కుటుంబ సమేతంగా,పెద్ద సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి, పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహాన్ని పొందాలని, వీణవంక శివాలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు..

## ఇంటర్, టెన్త్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్



**కబురు న్యూస్ కామారెడ్డి ఫిబ్రవరి 25** జిల్లాలో ఇంటర్, పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి, తేదీ వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 38 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరానికి గాను పరీక్షలు రాయనున్నారని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు 38 మంది చీఫ్ సూపర్డెంట్, 38 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందని, ఫ్లైయింగ్ స్క్వాడ్, సెట్టింగ్స్ క్వార్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నట్లు, పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్ష నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం కలవకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్, ఎస్ఈ శ్రావణ్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఎమ్మెల్సీని గెలిపించాలి... జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 25** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పట్టబద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులతో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని, విద్యావేత్త అయిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందె రమేష్, కుమ్మరి రాజు, విట్టల్ రెడ్డి, లక్ష్మా గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో నస్కల్ విద్యార్థుల ప్రతిభ




**కబురు న్యూస్ నిజాంపేట్**
నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ షాలిన్ కింగ్ - పూ కరాటే వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 23 న సంగారెడ్డిలో జరిగిన టవర్నమెంట్ లో నస్కల్ కింగ్ - పూ విద్యార్థులు తమ ప్రదర్శనను కనబరిచారు. ఈ పోటీలలో విద్యార్థులకు 6 గోల్డ్ మెడల్స్ 8 సిల్వర్ మెడల్స్ 3 బ్రౌన్ మెడల్స్ సాధించారు. మాస్టర్ స్వామి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. అందుకుగాను గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ హెల్ప్ ఆర్గనైజర్ పోచయ్య వీరిని అభినందించారు.

# కల్వకుంట పాఠశాలలో జరిగిన సంఘటన అవాస్తవం

**ప్రధానోపాధ్యాయురాలు మాధురి దేవి**




**కబురు న్యూస్ నిజాంపేట్....**
కల్వకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటన అవాస్తవమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జొన్న గడ్డ మాధురి దేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని తో ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని టాయిలెట్లు శుభ్రం చేయించారన్న మాట అవాస్తవమన్నారు. పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు ఈనెల 11న వారి కుటుంబ సభ్యులు బాగా లేకపోవడంతో విధులకు హాజరు కావడం లేదన్నారు.విద్యార్థిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడా అనే విషయంపై తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారి వివరణ అడగా విద్యార్థి పై ఆరోపణలు చేయడం మానుకోవాలని మాపై నిందారోపణలు చేయకుండా చూసుకోవాలని పాఠశాలలో లిఖితపూర్వకంగా లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి వివరణ కోరగా ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని ఇట్టి సంఘటనపై ఎవరు పాఠశాలకు ఫిర్యాదు చేయలేదని వివరణ ఇచ్చామని తెలిపారు .పాఠశాలలో సోషల్ సబ్జెక్టు సంబంధించి ఉపాధ్యాయుడు సెలవులో ఉండడంతో విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఇబ్బందులు గురవుతున్నారని త్వరలోనే తాత్కాలిక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.ఇకనైనా పాఠశాలపై ఆరోపణలు చేయకుండా పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం



- డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మర్రి నందకిషోర్ .

**కబురు న్యూస్ మెట్ పల్లి, ఫిబ్రవరి 25.**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల్లి శంకర్ మంగళవారం పలువురికి నియామక పత్రం అందజేశారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మర్రి నందకిషోర్ . మెట్పల్లి మండల అధ్యక్షులుగా చింతకుంట దేవేందర్ నియామక పత్రం అందజేశారు.నూతనంగా నియమకైనా వారిని పలువురు అభినందించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, మెట్పల్లి మండల్ డివిజన్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ పూదారి సుధాకర్ గౌడ్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ గంగోని సురేష్ అంజయ్య, బాష నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు .

# అల్లకట్టు సత్యనారాయణ కవి సేన అభినందన పత్రం .

**కబురు న్యూస్ మెట్ పల్లి, ఫిబ్రవరి25..**
జగిత్యాల జిల్లా మెట్టుపల్లి డివిజన్ కు చెందిన ప్రభుత్వ హింది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు,రాష్ట్రీయ ఉపా ధ్యాయులు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, జాతీయ అంతర్ జాతీయ అవా
ర్డులు పొందిన వీరు స్కౌట్ మాస్టర్ గా, వివిధ సామాజిక సేవలు అందించిన అల్లకట్టు సత్యనారాయ ణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనా పద అకాడమీ పొట్లూరి హరి కృష్ణ అధ్యక్ష త లో నిర్వించిన అంతర్జాలా కవి సమ్మేళనం లో కవి సేన కవి సమ్మేళనం ఈ ప్రశాంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు బంధు మిత్రులు, ఉపాధ్యాయులు,అభినందనలు
తెలియ జేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిని గెలిపించండి

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ**

**కబురు న్యూస్ కోరుట్ల ఫిబ్రవరి 25**
ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడి, జైలుకు వెళ్ళింది బిజెపి కార్యకర్తలమే అని,కాబట్టి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందని, బీసీల కోసం నిజంగా పోరాడేది బిజెపి మాత్రమే అని ,అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది బిజెపినే.ఈరోజు "బీసీలు బీసీలు" అని హంగామా చేస్తున్న పార్టీలు కేవలం ఓట్ల కోసం చేస్తున్న కొంగ జపమే! అని లేకపోతే కులగణనలో ముస్లింలను బీసీల్లో చేర్చినప్పుడు కాంగ్రెస్ మీద ఆ పార్టీలు, ఆ పార్టీల



ఎమ్మెల్సీ అభ్యర్థులు నోరు మెదపలేదు ఎందుకు? అని అది ఆ వర్గం ఓట్ల కోసం చేస్తున్న బుజ్జగింపు రాజకీయం కాదా? అని అందుకే వారికి ఓట్లు వేస్తే కాంగ్రెస్ కు వేసినట్టే! ఒకవేళ వాళ్ళు గెలిచినా, వారు చేరేది కాంగ్రెస్ పార్టీలోనే...బీసీల అభివృద్ధిని అనుక్షణం కాంక్షించే బిజెపి అభ్యర్థులనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి!మేధావులంతా ఒక్కసారి ఆలోచించి



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇతరులకు గుణపాఠం చెప్పాలన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాసం ప్రసాద్ ,చెట్లపెల్లి సాగర్ ,ఓం ప్రకాష్ ,గుండేటి వంశీ ,కట్ట శ్రీనివాస్ ,ఇట్యాల శంకర్ ,కొక్కుల మురళి,కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించండి...

**- పట్టభద్రుల న్యాయవాదుల ఓట్ల అభ్యర్థన...**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కబురు న్యూస్ కోరుట్ల ఫిబ్రవరి 25**
పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ కోరుట్ల బార్ అసోసియేషన్ సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో పలువురు పట్టబద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్నూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇట్టి ప్రచారంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ




నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు జిందం లక్ష్మీనారాయణ సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రామకృష్ణ డిగ్రీ కళాశాల పట్టబద్రులు కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు తన్నీరు శ్రీనివాస్ రావు మచ్చ రమణ మూర్తి గొనె రాజేష్ ఖన్నా కస్తూరి రమేష్ ఎంబేరి సత్యనారాయణ జక్కుల ప్రసాద్ ప్రభాకర్ గ్రంథాలయంలో పలువురు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్గాం తాహాసిల్దార్ ఔదార్యం:

**- నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ:**
**- అంగన్వాడి కేంద్రంలో పిల్లల మధ్య పెళ్లిరోజు వేడుకలు:**

**కబురు న్యూస్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఫిబ్రవరి 25:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో అంతర్గాం తాహాసిల్దార్ తూము రవీందర్ పటేల్ - ఉమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని అంతర్గాం తాహాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ మురుమూరు గ్రామపంచాయతీలో గల గొర్రె లావణ్య- రవి, జక్కుల స్వప్న- వెంకటేష్ అనె నిరుపేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మురుమూరు గ్రామంలోని పాతాళేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి కళ్యాణ మహొత్సవం సందర్భంగా ఆలయానికి 25 కిలోల బియ్యం బ్యాగును ఆలయ పూజారి కమ్మల



సత్యనారాయణ శర్మకు అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాహాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ.... తమ పెళ్లి రోజు పర్వదినాన్ని పురస్కరించుకొని తన వంతుగా మండల కేంద్రంలో పుణ్య కార్యక్రమములో భాగంగా నిరుపేద కుటుంబాలకు, పుణ్య కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాల్లో భాగంగా పాతాళేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవానికి 25 కిలోల బియ్యం బ్యాగు పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా అంతర్గాం మండలాన్ని తన వంతు ప్రయత్నం గా పై అధికారులతో మాట్లాడి మండలాన్ని అభివృద్ధి దిశగా



తీసుకు వెళ్లడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తానని, తాను మండలం లొ విధులు నిర్వర్తిస్తు ఉన్నంత వరకు మండలంలో ఎలాంటి సమస్య లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి కూడా తగిన న్యాయం చేస్తానని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు సహాయ సభ్య, చారీ టేబుల్ ట్రస్ట్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం ముర్ ముర్ మాడల్ అంగన్వాడి కేంద్రంలో పిల్లల మధ్య పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.

# మెట్టుపల్లి బార్ కౌన్సిల్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా జువ్వాడి కృష్ణారావు ప్రచారం

**కబురు న్యూస్ మెట్ పల్లి,ఫిబ్రవరి25**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు మెట్టుపల్లి బార్ కౌన్సిల్లో న్యాయవాదులను కలిసి విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తుందని పార్టీ బలపరిచిన అభ్యర్థికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మెట్టుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు కోటగిరి చైతన్య, సురభి అశోక్, మధుసూదన్ రెడ్డి ,అబ్దుల్ హఫీజ్, మోహన్ రెడ్డి ,రాజోజి భూమయ్య, తదితరులు పాలుగో న్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కీ ఓటు వేసి గెలిపించాలని సిపిఎం

**కబురు న్యూస్ జమ్మికుంట ఫిబ్రవరి 25**

మంగళవారం రోజున హుజురాబాద్ మండల సిపిఎం కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్ -నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావేత్త అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వుట్కూరి కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయాం మేరకు హుజురాబాద్ మండల శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు , మండల పరిధిలో ఉన్న పట్టభద్రులైన ఓటర్లు అందరు కూడా తమరి యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేయాలని ,విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపుగా నాలుగు దశాబ్దాలుగా విద్య, ఉపాధి రంగాలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు చేస్తూ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతారని అన్నారు.. శాసనమండలిలో విద్యా ఉపాధి అవకాశాలపై సంపూర్ణ చర్చలలో పాల్గొనే అవకాశం ఉందని.బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని రాష్ట్రస్థాయిలో సిపిఎం పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ హామీలు మాటలకే పరిమితమైందని అన్నారు.

# విశ్వభారతి లో ఫేర్వెల్ హంగామా...






**- అలరించిన విద్యార్థుల నృత్యాలు:**
**- ప్రతి ఒక్క విద్యార్థి జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:**
**- చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్:**

**కబురు న్యూస్ రామగుండం:ఫిబ్రవరి 25:** విశ్వభారతి విద్యాసంస్థల ఫేర్వెల్ హంగామా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.స్థానిక విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అయినటువంటి నవోదయ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్, విశ్వభారతి హై స్కూల్ ,లోని పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి రాబోయే కొద్ది రోజులలో 10వ తరగతి పరీక్షలు రాసి బాహ్య ప్రపంచానికి పరిచయం కాబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ 9వ తరగతి విద్యార్థులు వారికి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.విశ్వ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ , సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్ , ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ముందుగా చెర్మెన్ యాదగిరి గౌడ్ సరస్వతి దేవి చిత్ర పటానికి పుల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ.... వారి విద్యార్థి జీవితంలో జరిగిన మధుర క్షణాలను వారి ఫేవరెట్ టీచర్స్ ను గురించి మాట్లాడారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి గురువులకు, పాఠశాలకు ,వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తామని హామీ ఇచ్చారు... పదవ తరగతి విద్యార్థులు ఇప్పటివరకు వారికి చదువు చెప్పినందుకు గురువులకు కృతజ్ఞతా భావంతో గురువులను సత్కరిస్తు వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ కార్యక్రమ ముఖ్య అతిథి బందారపు యాదగిరి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పదవ తరగతి విద్యార్థులు బావి భారత జీవితంలో తమ తల్లిదండ్రులు కలలుగన్నట్లుగా ఉన్నత విజయాలను సాధించి మళ్లీ ఒక పది సంవత్సరాల తర్వాత ఇదే స్కూలుకు




అతిథులుగా రావాలని సూచించారు..... విద్యార్థులందరూ జీవితం లో ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి దేశానికి సేవ చేసే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జులు జగన్ , మధుకర్, ఆశాలత , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ ఐఐటి పాఠశాల లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు:

**- క్రమశిక్షణ తో కూడిన చదువే రేపటి బంగారు భవిష్యత్తు కు నాంది:**
**- కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్:**







**కబురు న్యూస్ పాలకుర్తి: ఫిబ్రవరి 25:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ పంచాయితీలోని ప్రముఖ పాఠశాల ఐన యూనివర్సల్ ఐఐటి పాఠశాల లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ హైస్కూల్లో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు పార్టీ ఇవ్వగా, ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంస్కృతిక,నృత్యాలు, ఫన్నీ గేమ్స్, పాటలు,చమత్కార ప్రశ్నలు అడగడం, ఉపన్యాసాలు ,మొదలైన కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వారి అనుభవాలు గురు, శిష్యుల సంబంధం ,బంధవ్యాల, గురించి ఉపన్యాసాలలో వెల్లడించగా అందరి హృదయాలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ... పాఠశాలలో నేర్చిన చదువు, అనుభవం, క్రమ శిక్షణ ,వారి పై చదువులకు బాటలు వేస్తుందని ,భవనానికి పాఠశాల పునాది అని వారి అద్భుతమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు.

# తెలంగాణ గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ.

**నీరా కేఫ్ ను ఎత్తివేయడం దారుణం.సేఫ్టీ మొకులు అందించాలి**



**కబురు న్యూస్ జమ్మికుంట ఫిబ్రవరి 25** జమ్మికుంట పట్టణంలోని (మడిపల్లి కూడలి)శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తాలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్ల గౌడ్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీర స్టాళ్లను హైదరాబాదులోని నక్లెస్ రోడ్ లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు విస్తరిస్తామని చేయలేకపోయినారు ఇప్పటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ లకు అన్యాయం చేసే విధంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి అట్టి ఆనవాళ్లు లేకుండా చేసే ప్రయత్నము చేస్తున్నారనీ వాపోయారు గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి నీరాకేఫ్ ఎలా ఎత్తివేస్తారని అన్నారు ఒకవేళ అదే జరిగినట్లయితే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు దీనిపై ఈ ప్రాంత మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తగు చర్యలు తీసుకొని జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ అన్ని కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు అలాగే సేఫ్టీ మొక్కులు అందిస్తావని చెప్పి ఇప్పటివరకు కూడా అందకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికే చాలామంది గౌడుల ప్రాణాలు కోల్పోయారని అంగవైకల్యంతో ఉన్నారని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సేఫ్టీ మొక్కులు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీపతికృష్ణ గౌడ్ నాగపురి రమేష్ గౌడ్, నాగపురి ప్రభాకర్ గౌడ్ ముక్కర విజయ్ గౌడ్ పాల్గొన్నారు

# ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన డైరెక్టర్.

**కబురు న్యూస్ రామగిరి ఫిబ్రవరి 25.** జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ నీ మర్యాదపూర్వకంగా సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కలిశారు.




జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని మంగళవారం ఢిల్లీ లోని వారి కార్యాలయం నందు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బేగంపేటలో కరెంటు స్తంభాల ఏర్పాటు



**కబురు న్యూస్ రామగిరి ఫిబ్రవరి 25.** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని బాపురావు పల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసినట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ తెలిపారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి గ్రామంలోని మధ్య స్తంభాలు విరిగిపోయే దశలో ఉన్న స్తంభాలు ఎక్స్టెన్షన్ స్తంభాల సమస్యని ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామానికి నలభై విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్,దాసరి శివ, చంద్రమౌళి చంద్రమౌళి ఇల్లందుల సంజీవ్, నర్సయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి.



**కబురు న్యూస్ కరీంనగర్ ఫిబ్రవరి 25**

**జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్.**

జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యామ్ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వచ్చే నెల మార్చి 18,19 తేదీలలో ఢిల్లీలో జాతీయస్థాయిలో తెలంగాణ భవన్లో జరిగే మహిళా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 20 మంది ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33 శాతం లో 50% సబ్ కోట కల్పించాలని ప్రధానమైనటువంటి అంశం మీద ఈ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో కోరారు.మహిళలతో పాటు బీసీ అన్నదమ్ములు బీసీ సంఘాల్లో ఉన్నటువంటి బీసీ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమ కారుడు విఠల్,బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తిలత,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూపశ్యాం, ఓయూ జేఏసీ నాయకుడు మహిపాల్ యాదవ్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రమా ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కన్వీనర్ ఐల ప్రసన్న, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో జోరుగా బిజెపి ప్రచారం..

**- పార్టీ అధ్యక్షులు అనిల్...**

**కబురు న్యూస్ శంకరపట్నం ఫిబ్రవరి 25**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో జోరుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్ ,మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి, టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్క కొమురయ్యకు మద్దతుగా బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో, మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,ఆయా గ్రామాల బిజెపి నాయకులు, పట్టభద్రుల ఓటర్లను కలిసి, బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పట్టభద్రులు టీచర్లు ఆకర్షితులై ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకే తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించేందుకు పట్టభద్రులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని ఆశాభావం అనిల్ వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు డబ్బుకు ఆత్మ అభిమానానికి జరుగుతున్న ఈ పోరులో ప్రతి ఒక్క పట్టభద్రుడు, గౌరవ అధ్యాపకులు సైతం బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి భూత్ ఇంచార్జులు రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, పలు గ్రామాల నాయకులు బిజిలి సారయ్య, కనకం సాగర్, పెసరి వీరార్జున్, బొజ్జ సాయి ప్రకాష్, బోడ తిరుపతి, మెడిశెట్టి రాజేష్, విజెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటేయండి:

**ప్రభుత్వ సలహాదారు హార్కార వేణుగోపాల్ రావ్ విస్తృత ప్రచారం:**

**కబురు న్యూస్ పెద్దపల్లి జిల్లా రామగుండం:ఫిబ్రవరి 25**



ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో పట్టుభద్రుల ను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ సలహాదారు హార్కార వేణుగోపాల్ రావ్ కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణంలోని లిటిల్ సిటిజన్ స్కూల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ సిటిజన్ స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు,సమ్మీరెడ్డి సలీం, కాంగ్రెస్ నాయకులు వాజీద్ ఖాన్,మొహమ్మద్ రహీమ్, నరేందర్,శ్యామ్, మురళి, జావేద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆయన్ని బాగా మిస్ అవుతున్నా!

కబురు సినిమా ఫిబ్రవరి25:
తెలుగులో ఒకప్పటి స్టార్ హీరోయిన్.. ప్రస్తుతం బాలీవుడ్‌కి మకాం మార్చిన కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. గతేడాది ఆమె.. బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. షూటింగ్ సమయంలో తన భర్తను మిస్ అవుతున్న విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాలో ఒక వ్యాఖ్య చేసింది రకుల్. “సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్‌ను ధరిస్తాను” అంటూ చెప్పుకొచ్చింది. దాంతోపాటు ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె ‘జేబీ’ అనే పేరుతో భర్త పేరును



# ఒకేసారి కన్నడ.. ఇంగ్లీష్ భాషల్లో టాక్సిక్

కబురు సినిమా ఫిబ్రవరి25:
‘కేజీఎఫ్’ సినిమాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయకుడు యశ్. ఇప్పుడాయన ‘టాక్సిక్: ఎ పెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’తో గ్లోబల్ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తగ్గట్లుగానే ఇప్పుడీ సినిమాని కన్నడతో పాటు ఇంగ్లీషులోనూ ఏక కాలంలో చిత్రీకరిస్తున్నారు. ఇలా ఓ కన్నడ సినిమా ఒకేసారి ఇంగ్లీషులోనూ తెరకెక్కుతుండటం ఇదే తొలిసారని ఆ చిత్ర వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇది మిగతా భారతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోనూ డబ్ కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. “విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలతో ముడిపడి ఉన్న ఈ సినిమాని అన్ని ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాదించేలా రూపొందిస్తున్నాం. ఇది తప్పకుండా అన్ని సరిహద్దుల్ని చెరిపేస్తుంది” అన్నారు. దీంట్లోని యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రముఖ హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ నేతృత్వం వహిస్తున్నారు. కియారా కథానాయిక. నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాని కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



# మన బలాన్ని మనం కోల్పోతున్నాం!

కబురు సినిమా ఫిబ్రవరి25:
“జలియన్ వాలా బాగ్‌లో జరిగింది అంతా ఓ కుట్ర... కానీ దానిని ఎలా నిరూపించాలి..” అంటున్నారు యువ నటులు తారుఖ్ రైనా, నికితా దత్తా. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సిరీస్ ‘ది వేకింగ్ ఆఫ్ ఎ నేషన్’. 1919 ఏప్రిల్ 13న జరిగిన జలియన్ వాలా బాగ్ ఉదంతం ఆధారంగా తెరకెక్కుతున్న సిరీస్ ఇది. హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో రామ్ మధ్వాని రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది సిరీస్ బృందం. “ఇండియాలో మన సామ్రాజ్యం కూలిపోయింది, జలియన్ వాలా బాగ్‌ను మొదలు పెట్టింది బ్రిటిష్ ప్రభుత్వమే, మనం భారతీయులం.. మన బలాన్ని మనం కోల్పోతున్నాం..” లాంటి సంభాషణలతో సాగుతున్న ఈ ట్రైలర్ సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. ఇందులో న్యాయవాదిగా శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు తారుఖ్. ఈ సిరీస్ మార్చి 7న సోనీలివ్‌లో ప్రసారం కానుంది.



# నిహారిక ‘మద్రాస్‌కారన్’.. తెలుగులో స్ట్రీమింగ్: ఎప్పుడంటే?

కబురు సినిమా ఫిబ్రవరి25:
నటించిన చిత్రం ‘మద్రాస్‌కారన్’. షేన్ నిగమ్ హీరో. వాలి మోహన్‌దాస్ దర్శకుడు. ఈ తమిళ్ యాక్షన్ ఫిల్మ్ జనవరి 10న థియేటర్లలో విడుదలైంది. కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చింది. ‘ఆహా’లో ప్రస్తుతం తమిళ్‌లోనే స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా బుధవారం (ఫిబ్రవరి 26) నుంచి తెలుగులోనూ సందడి చేయనుంది. సోషల్ మీడియా వేదికగా సదరు సంస్థ ఈ వివరాలు ప్రకటిస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది
ఇంజినీర్ అయిన సత్య అలియాస్ సత్యమూర్తి (షేన్ నిగమ్) రైతుగా మారతాడు. తండ్రి, భార్య మీరా (నిహారిక)తో కలిసి గ్రామంలో నివసిస్తుంటాడు. ఊహించని రీతిలో కొందరు దుండగులు అతడిపై దాడి చేస్తారు. తన శత్రువు సింగమ్ అదంతా ప్లాన్ చేసి ఉంటాడని సత్య అనుకుంటాడు. మరి, ఆ సింగమ్ ఎవరు? వీరిద్దరి మధ్య గతంలో ఏం జరిగింది? శత్రువు నుంచి తన కుటుంబాన్ని సత్య ఎలా కాపాడుకున్నాడు? తదితర అంశాలతో రూపొందింది ఈ చిత్రం.



# విజయ్ దేవరకొండ రికార్డును బీట్ చేసిన నాని

కబురు సినిమా ఫిబ్రవరి25:
ఒక్క టీజర్‌తో ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు హీరో నాని . అతడి పుట్టినరోజు సందర్భంగా ‘హిట్: ది థర్డ్ కేస్’ టీజర్‌తో అటు ఫ్యాన్స్‌ను ఇటు సోషల్ మీడియాను షేక్ చేశారు. దీంతో సినిమాపై విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. తాజాగా విడుదలైన ఈ టీజర్ 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులను సొంతం చేసుకుంటోంది. ఇటీవల విడుదలైన విజయ్ దేవరకొండ ‘కింగ్ డమ్’ టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను ‘హిట్ 3’ అలవోకగా బీట్ చేసింది.విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘కింగ్‌డమ్’ . పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా టీజర్ ఇటీవల రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ చెప్పిన మాటలతో ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు కలిగించింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న ‘హిట్ 3’ టీజర్ తాజాగా విడుదలై యూట్యూబ్‌లో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు.‘హిట్’ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ‘23’ కథేంటి?

కబురు సినిమా ఫిబ్రవరి25:
‘మల్లేశం’, ‘8 ఏ.ఎం మెట్రో’, చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు రాజ్ రాచకొండ. ఇప్పుడాయన దర్శకత్వంలో రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా నిర్మాణంలో ఓ సినిమా రూపొందుతోంది. తేజ, తన్మయ, ఝాన్సీ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి ‘23’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు ఈ చిత్ర టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల విడుదల చేశారు. “ఇది హృదయాల్ని కదిలించే ప్రేమకథతో రూపొందిన సినిమా. పశ్చాత్తాపం, విముక్తి లాంటి లోతైన అంశాలతో ముడిపడి ఉంటుంది. ఇది ప్రేక్షకుల్ని అలరించడమే కాకుండా ఆలోచింపజేసేలా ఉంటుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం” అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: మార్క్ కె.రాబిన్, ఛాయాగ్రహణం: సన్నీ కూరపాటి.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com